# ది న్యూటాకి పిక్చర్ ప్యాలస్, నెల్లూరు.
(ముద్దులొలుకు క్రొత్త హాలులో)

దిగ్విజయముగ
రెండవ వారము

7–5–35
ఒక వారము మాత్రమే
సోమవారం 20 వేలమంది
జనముచేత ఆకర్షింప
బడి పొగడబడినది.




భక్తిరస
ప్రధానమగు
అపూర్వ
తెలుగుటాకి.
70 పాటలతో
యుల్లసిల్లుచుండు
ఒకొక్క పాట
వరాల మూట
దినమునకు
రెండాటలు
6 గం॥ 9-15 గం॥

గ్రామఫోను రికార్డులందు తన గానమాధుర్యముచే ఆంధ్ర ప్రజాదరణమును చూరగొని అపూర్వకీర్తి గడించిన

రంగమార్తాండ **కపిలవాయి రామనాథ శాస్త్రిగారు (నారద).**

కలకత్తా కాళీ ఫిలింకంపెనీవారిచే ఆ. ర్. సి. ఎ. మిషనుపై తయారుచేయబడిన

# శ్రీకృష్ణ తులాభారం.

డబల్ ఆ. ర్. సి. ఎ. ప్రొజక్టరుపై

నారదుని పాటలు.
"పాశ్చాత్యజాతుల గోపాలు" "భువి వినుడు నారదు వీణా"
"నల్ల మొగ్గ బాగ" "వారి నీ మహిమా" "నటనాంగి"
"మహానుభావ" "భక్తజన" "గుణవతులారా" మొదలగు
పాటలు గానము చేయబడును.



తరువాతఫిలిం:—
అడవిమృగములతో నిండిన
"టార్జాన్"
మెట్రో గోల్డ్విన్ ఫిలిం!!

అత్యద్భుత దృశ్యములు.

నారదుని ప్రవేశము, బృందావనమున శ్రీకృష్ణునికై రాధ పరితపించుట, సత్యభామ వనవిహారము, ప్రణయ ప్రసంగము, రుక్మిణి పుట్టినదినమని సత్య పెట్టినదినమని శ్రీకృష్ణుని ఆహ్వానించుట, రుక్మిణివిందు, సత్య శయ్యా గృహము, భర్తృవియోగ పరితాపము, నారదుడు సత్యకు వ్రతము నుపదేశించుట, సత్యాంగీకరించుట, (సత్య అభినయము భావపూరితము,) శ్రీకృష్ణుడు పత్న్యాగ్రహ ప్రవేశము, సత్య పుణ్యకవ్రత క్రమము. పారిజాతమును దానముచేయుట, నారదుడు శ్రీకృష్ణుని అమ్ముట, సత్య గర్వభంగము, రుక్మిణి తన మహిమచే నొక తులసీదళముతో కృష్ణుని తులదూచుట, రాధ కృష్ణునిలీలలం యమునలో గాంచి యందు దుముకుట, కృష్ణుడు ఆమెను వశుడగుటను అభయమిచ్చుట, పారిజాతము కేశేంద్రలో కమచేరుట, విశ్వరూప దర్శనము కన్నుల పండువుగానుండును.

టాపికల్ సీనులు:— { అర్ధోదయం 10 లక్షల జనం, కాళీఘట్టం దక్షిణేశ్వర దేవాలయం, రామకృష్ణ పరమహంస బేలూర్ మఠ్, బెనారస్‌సిటీ, కాళీదేవాలయం, కలకత్తా, హుగ్లీనది, గంగానది మున్నగునవి ప్రదర్శింపబడును.

టి. బాబురావు,
మేనేజరు.

యస్. అహమద్ ఖాన్,
ప్రొప్రయిటర్.

# రైతు బిడ్డ.

(నారపరెడ్డి రామిరెడ్డిగారు.)

ఒకని కష్టాని కాసించి యూరుకొనక
మొకలి చెమటూర్చి యీభూమి తడిపియున్ని
సస్యసంపూర్ణ జేసి యసంబు గాంచు
రైతుబిడ్డను ప్రకృతి నా రాజ్యలక్ష్మి॥

తరిగి పోవని సస్యసంభరితమైన
ధరణి మనసార నమ్మిన ధర్మమూర్తి
మెన్ని విప్లవంబులకు నొక్కింతయైన
చలన మొందని శాంతి విస్తారుడైన
రైతుబిడ్డను ప్రకృతి నారాజ్యలక్ష్మి॥

నాలు మొనగల నాగేలు కేల బట్టి
భృత్యవరుడగు వృషభేంద్రు పెంపుచేత
ధరణి గర్భంబు జీల్చి రత్నాలు దెచ్చు
రైతుబిడ్డను ప్రకృతి నారాజ్యలక్ష్మి.

మాయ మర్మము లెరుగని మనసుతోడ
రక్తమాంసాలు కరగించి రాసి బోసి
నాగరీకుల కుట్రలో నలగి తొలగి
వారి కర్పించి యీర్ష్యల భంగపడని
రైతుబిడ్డను ప్రకృతి నారాజ్యలక్ష్మి.

అవని శాసించు రాజు సింహాసనంబు
పోటు బంటగు వీరుని పోతరంబు
విజ్ఞవీగెడు కోటీశు విభవమెల్ల
మెవని స్వేదాంబుకణముల నెసగు అట్టి
రైతుబిడ్డను నేను నారాజ్యమిద్ది॥

ఎన్ని యుగములు గడచెనో యేమొ గాని
ఆయుధము హాలి యొక్కింత యరిగి పోదు
మా వృషభరాజు అర్రైన మంట గనదు
బడలికనుమాట నెప్పుడు నుడువ బోని
రైతుబిడ్డను ప్రకృతి నారాజ్యలక్ష్మి॥

(మధువనము.)

2

(1—5—35 తేదిన ఇందుపూరు ఫిర్కా మహాసభలో చదువబడినవి.)

శ్రీ వసుంధరా రమణి విశేషకరుణ
రైతుబిడ్డలు విజ్ఞాన రమ్యులగుచు
సంఘ సంస్థాపనోత్సాహ శక్తి మెఱయ
ఆత్మ సౌభాగ్యసన్నతిం జెంది హాయిగనుత॥

లెండోయీయిక నిద్దురల్ విడచి మీరేల కాలమాహాత్మ్యముల్
కొండల్పిండియొనర్చు మీ బలముల గూర్పంప వేవేగమే
రండో రైతు కుమారులార! యిట మీరల్ గూడి మీకష్టముల్
ఖండింపంగల యోచనల్సలుపుడీ కార్యాను కూలంబుగాన్॥

రైతు ప్రభాతమయ్యె, తిమిరంబులువీడె ప్రబోధరావముల్
చేతము రంజిలంగ నవజీవనకాంతుల నిండె నెల్లెడన్
యీ తరుణంబు వ్యర్థమొనరింపక రైతుకుమార! రమ్ము బా
లాతప కాంతులందు హృదయాబ్జము ముట్టిన చింతలంతమా॥

కండలు రక్తముంగరగి కారిచినట్టి శ్రమంబు వ్యర్థమై
పండెనటన్న పేరునకు పాలికపంటయు లేక యీగతిన్
దండుగ సేద్యపుంవ్యయము జాపురమయ్యె ఋణంబు పన్నులన్
గండు మెకంబునోటి కెరగాబడి పోతివినేడు సోదరా॥

పసుల సౌకర్యమ్ముల్ పాడుగానుంటచే, పసులనష్టపు ఋణ భారమొకట
పంటలు మరిమరీ, పాడైనకతమున, వ్యవసాయపుం ఖర్చు వ్యసనమొకట
ఫలితమే మెరుగని, పాపమై పైబడ్డ, సర్కారుపన్నుల జ్వాలలొకట
మొత మహాత్ముల చింతలపాల్జేయు, సంసారభార విచారమొకట

యిన్నిటికి మూలసూత్రమై మెసగునట్టి, నవ్యనాగరికత నీకు నాశమొంది
ఋణములకు దాసుడవుగా శపించినైన విరతి మొసగక దుఃఖాంతె వెట్టిపోచు
దీనదృష్టులతోడ, దిక్కులదిలకింప, ఫలమొకింతమనకు గలుగబోదు
రైతుసంఘంబుల, ప్రతియూరస్థాపించి, రైతులబలమెల్ల రాసిజేసి,
నిరత కార్యోత్సాహ నియతులై తమశక్తి కష్టాల కెదురొడ్డ గలిగిరేని
అర్థికమాంద్యంబు లడుగంటునానాడె రైతు సౌభాగ్యంబు రాణకెందు॥

మనసునీరుకేయు మన కష్టనష్టముల్
నోరుగల్గి ప్రభుల గోరుకొనక
మూలనొదిగి యొదిగి మగ్ధులమైయున్న
గతులు లేవునేటి కాలమందు॥





నమ్మకమైన నగల వర్తకులు

గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు,

చిన్నబజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల కమలములతో నగలు తయారు చేసి యివ్వబడును.


స్టౌ బీడి




ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.

పండిత డి. గోపాలాచార్యులువారి

జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కృశించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచే జిక్కి, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృత మొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వమంతయు కలుగజేసి, మానసశక్తి ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్ద సీసా రు 3—4—0.
చిన్న సీసా రు 1—12—0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము

పోస్టుబాక్సు నెం 287, మద్రాసు

## ఋణములు: వడ్డీలు.

ప్రపంచమంతయు ఆర్థికమాంద్య మావరించి వ్యవసాయమే ప్రధానముగు పరిశ్రమనైన భారతదేశమునందు రయితులు క్రుంగిపోయిరి. మరీ క్లిష్టపరిస్థితులు జమీను రైతులను ఎదుర్కొని యున్నవి. పంటలుపోయి ధరలులేక గవర్నమెంటు శిస్తులుగూడ కట్టుకోలేక రైతులు గగ్గోలు పెట్టుతున్నారు. వ్యవసాయమువల్లవచ్చే ఆదాయం రైతులకు కుటుంబ పోషణమునకు చాలలేదని ప్రపంచములో ఆర్థిక శాస్త్రజ్ఞులంత అభిప్రాయములు వెలిబుచ్చినారు. అనుభవమువలనగూడ వ్యవసాయదారులకు స్పష్టమయింది. ఈ క్లిష్ట పరిస్థితులలో రైతు ఋణము తెచ్చుకోక తప్పింది గాదు.

సాధారణముగా ప్రపంచమందలి వర్తకము లన్నింటిలోపల వడ్డీవర్తకము ప్రధానస్థాన మాక్రమించును. ఈ వర్తకమునం దగుల్కొనిన ఋణదాత లెంతటి నిరర్థ లాభముల నందుచుండెదరో ఋణగ్రస్తులంతటి దంతుగలతో గూలిపోవుచుందురు. ఆర్థికముగా ఋణగ్రస్తుల నింతటియక్కోలోకమున కీడ్చి వేయునందుకుటచేతనే బాదాపు సకల మత ప్రవక్తలచేతను గర్హింపబడినది. గాని డబ్బు అవుసరంలేనివారు నెవరునుండరు. వ్యక్తులకేగాక పెద్దపెద్ద సామ్రాజ్యములుగూడ యిచ్చిపుచ్చుకొనుట తప్పదు. ఋణగ్రస్తుని దివాలకు ఋణదాత విచారింపడు. అవసరాని కందిచ్చినపుడు దైవమువలె గనుపించినను యమదూతవలె ప్రతివానిచేతను భయంకరముగా జూడబడు చుండును. దూహాయలకుగల సంతాన మెవరు ప్రేమించకుండురు? బిడ్డలకన్న మనుమలుముద్దు, అసలుకన్న వడ్డీముద్దు" అని వంకెత్తు రెడ్డినాయుడుగారు వ్రాసిన మహావాక్యము అనుభవములోనిది గాన పుచ్చుకొనువారు కూలిపోకుండునట్లు అప్పిచ్చువాని దురాశా వాహినికొక యానకట్ట నిర్మించినచో దేశీయులంతగా దివాలలోబడిపోరు. ఈ యప్పు నేమాత్రమే నగగొట్టుదమా! యని పుచ్చుకొనువారును మీరి యాస్తిసంతను వడ్డీచేత మంచివేద్దామని యిచ్చువారును యీదేశమునగలరు. ఋణభారముచే ప్రజలు కృంగిపోవు చున్నారనుటలో అతిశయోక్తి యేమిగలదు?

ఫ్రెంచి న్యాయస్థానములయందు అంగీకరించినట్లు అనగా 100-కి రు 10 లకు మించిన వడ్డీగలదస్తావేజు రిజష్టరు చేయబడదు. అసలు సొమ్ముతో సగానికి సరిపోవునంతటి వడ్డీకిమాత్రమే డిక్రీ యివ్వబడును. అప్పుడప్పుడు వసూళ్లుయిచ్చియున్న వడ్డీలన్నియు మొత్తము జేసి చూచినయెడల ఋణ మొత్తములోని సొమ్ముయొక్క అర్థభాగమునకుమించిన యెడల ఆ మించినసొమ్మును అసలులోనుండి మినహాయించి డిక్రీ చెప్పబడును. ప్రోనోటులో యెంత దండన షరతులతో వడ్డీ వ్రాసుకున్నను అది కోర్టుకువచ్చిన యెడల యెంతకాలమైనా ఎంతవడ్డీ పెరిగినను అసలు సొమ్ములో సగానికి సరిపోవునంతటి వడ్డీకి మాత్రమే డిక్రీ యివ్వబడునుగాన అసలు సొమ్ములో సర్థభాగమునకన్న మించకూడదని వడ్డీపద్ధతి ననుసరించినగాని మన దేశమును పిప్పిచేయుచున్న వడ్డీవిధానము ఘోరాపదనుండి తప్పించలేము. ఈ ఫ్రెంచి వడ్డీవిధానమును దేశోద్ధరణమునకై కంకణము గట్టుకున్నను మహాత్ములు యించుక గమనించి దేశమున కనువగు మార్పులతో దాని ననుసరించుట బాగుండును. రైతుల క్షేమముగోరి అట్టి మార్పులకై అహర్నిశలుపాటుపడే రైతునాయకులనే సభల కంపించి రైతుల అభివృద్ధికి మార్గం సుకరం చేయవలసివుంది.

వి. జి. స్వామి.

---

## నోటీసు.

నెల్లూరు జిల్లా దరిశి తాలూకా నారసింహ్వా నాయునిపాలెం అగ్రహారంలో పదవ భాగమ్ము కు హక్కుదార్లు జగర్లపూడి వెంకటసుబ్బయ్య యీ యల్లమందయ్య అయివున్నారు. జగర్లపూడి వెంకటసుబ్బయ్యకు నేను దత్తుకుమారుడనై వున్నాను. పై యిద్దరు నాకు పైవారి ఆస్థిని దఖల్ వ్రాసియిచ్చి యిచ్చియున్నారు. సదరు ఆస్థినాకు చెందకుండా వుండు లాగ్ను పైన చెప్పబడ్డ యల్లమందయ్య యున్నూ యింకా మరికొందరున్నూ దురాలోచనలు చేయుచూ ఆస్థినిపరాధీనము చేయవలెననిన్ని లోకులకు ఋణములున్నట్లు పొనోట్లు కల్పించవలెననిన్ని ఆలోచనలు చేయుచున్నారు. పైవిధముగా దురాలోచనలతో పరాధీనము చేసినను చెల్లకూడదనిన్ని సదరు యల్లమందయ్యకుచేయు పరాధీనమున్నూ ఋణములున్నూ ఆస్థినిబద్ధపరచజాలవనిన్ని యిందు మూలకముగా సకలమైనవారికి తెలియజేయడమైనది.

జాగర్లపూడి సుబ్రహ్మణ్యం,
నారసింహ్వా నాయునిపాలెం అగ్రహారం.

---


## ఉచిత చికిత్స

స్త్రీ వ్యాధులకు — గనేరియాకు

స్త్రీ వ్యాధులు, సుఖవ్యాధులు, వానివలన కలిగిన కీళ్ళనొప్పులు గండమాలాదులకు పదిసంవత్సరముల అనుభవముపై చికిత్స వ్యాధి ఎంత తీవ్రముగనున్ననుసరే. బీదలకు గనేరియాకు 15-5-35 వరకు చికిత్సఉచితము.

పంతెంగి సుబ్రహ్మణ్యశర్మ,
అత్తితోట, నెల్లూరు.

## నేషనల్ ఇండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్.)

### సిన్హా ప్రభువుగారి ప్రశంస.

లండను,
5 సెప్టెంబరు 1934

ది మేనేజింగు ఏజెంట్లు,
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెని (లిమిటెడ్.)
12 మిషన్‌రో, కలకత్తా.

అయ్యా,

నాస్వంత జీవిత భీమా పాలసీ నెం నెం 6249 యల్, బి పూర్తికాగానే, వాగ్దానము చేయబడిన మొత్తము అతి త్వరితముగా కలకత్తా నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారిచే తీర్మానింపబడినదని తెలుపు మిగుల సంతోషముగా నున్నది. ముఖ్య కాగితములను వారికి పంపినవెంటనే రు 10,000 లు చెక్కు నాకు చేరినది. నాపాలసీ అమలులోనున్న కాలములో కంపెనీవారు నాయెడల కనబరచిన మర్యాదను నేను చాలా మెచ్చుకొను చున్నానని తెల్పుటకు నాకు సంతసముగ నున్నది.

ఇట్లు,
(సం) సిన్హా ఆఫ్ రాయిపూర్

వివరములకు:—

సబ్ ఆఫీసు,
బెసంటురోడ్డు,
బెజవాడ.
1011 సుల్తానుబజారు, హైదరాబాదు.

యం. రామారావు,
ఆర్గనైజరు,
అత్తితోట అగ్రహారం, నెల్లూరు.
టి. వి. రాఘవయ్య,
సెక్రిటరి.

మద్రాసు రాజధాని (స్వదేశి సంస్థానములుచేరి)
334, తంబుశెట్టివీధి, పోస్టుబాక్సు నెం 150, మద్రాసు

## ది స్టార్ ఆఫ్ ఇండియా

### ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

8, తంబుదాసువీధి, మదరాసు.

### అభివృద్ధి

| | |
|---|---|
| చేరినవ్యాపారము | రు. 27,00,000 |
| పూర్తిచేసిన వ్యాపారము ... | ,, 20,00,000 |
| దాదాపు ఆస్తులు ... | ;, 2,00:000 |
| గవర్నమెంటు హమీలపెట్టుబడి | ,, 95,000 |
| చెల్లించిన క్లయిములు (ఇండస్ట్రియల్) స్కీములు. | ,, 2,50,000 |

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు"
అని ఆక్చ్యుయరీ కె. బి. మాధవగారు ప్రశంసించి యున్నారు.

ధారాళమైన కమీషను వేతనముపై పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

యమ్ యస్. ఆర్. ఎ. గుప్త,
మేనేజింగు ఏజంటు.


సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకటాద్రినాయుడు, జమీన్ రైతు ప్రెస్, గాంధీపేట, నెల్లూరు.